10

# ఎన్నుకొనుటకు ఆక్షేపించు ప్రజలు

## ప్రవక్తయైన ఏలీయా, 1

## (1 రాజులు 17; 18)

మనమందరము జీవితములో, మన భవిష్యత్తును నిర్ణయించే ఎంచుకొవటం జరుగుతుంది. ఏ బడిలో చేరాలి, ఎవరిని వివాహం చేసుకోవాలి, ఏ వృత్తిని చేపట్టాలి, ఎక్కడ నివసించాలి అని మనం ఎన్నిక చేసుకొంటాము.

అయినప్పటికి, మన పెద్ద నిర్ణయం, 1 రాజులు 18వ అధ్యాయములో మనం చదువు సందర్భములో ఇశ్రాయేలీయులు తీసుకొనిన నిర్ణయం లాగే ఉంటుంది. 17వ అధ్యాయములో పరిచయం చేయబడిన ప్రవక్తయైన ఏలీయా ద్వారా ఎంచుకొనుట తెలియజేయబడినది.

ప్రజలతో ఏలీయా సవాలు 18:21లో తెలియజేయబడినది: "యెన్నాళ్ళ మట్టుకు మీరు రెండు తలంపుల మధ్య తడబడుచుందురు? యెహోవా దేవుడైతే ఆయనను అనుసరించుడి, బయలు దేవుడైతే వాని ననుసరించుడి … జనులు అతనికి ప్రత్యుత్తరముగా ఒక్క మాటైనను పలుకకపోయిరి" అని చదువుతాము. ఆనాడు ఇశ్రాయేలీయుల ముందుంచబడిన ఎన్నిక, "మనము దేవుని సేవించాలా బయలునా?"[1] అని ఇంకా అది మనముందుంచబడినది.

అప్పుడు ఇశ్రాయేలీయులు ఒక నిర్ణయం తీసుకోవలసి వచ్చినట్లే, ఇప్పుడు మనం ఒక నిర్ణయం తీసుకొనునట్లు ఆ సవాలు మనముందుంచబడినది. ఆ నిర్ణయం తీసుకొనుటకు సిద్ధపడుటలో, ఆ ఏర్పాట్లు కథ, మరియు ఆ పోటీవలన వచ్చిన ఫలితాలు, మనకున్న ప్రత్యమ్నాయాలు నిర్ణయించుకొనుట మొదలగునవి మనం చూడాలి.

### ఆపద

*ఇశ్రాయేలులో ఆపద.* చరిత్రలో, ఏలీయా కాలము ఇశ్రాయేలీయులకు ఆపద సమయం. ఈ సమయంలో అనేకమంది బయలును ఆరాధిస్తున్నారు; మెట్టుకు, ఉత్తర రాజ్యమైన ఇశ్రాయేలు నుండి నిజదేవునియందలి విశ్వాసము కనుమరుగయ్యే ప్రమాదంలో పడింది. అనేక మంది బయలుకు సేవ చేయుటకు దేవుని తిరస్కరించుటమే కాదు, కాని ఇతరులు దేవుడు, బయలు ఇద్దరి మీద విశ్వాసముంచారు; వారు ఇద్దరినీ ఆరాధించ ప్రయత్నిస్తున్నారు. 1 రాజులు 18:22లో ఏలీయా, "యెహోవాకు ప్రవక్తలైన వారిలో నేను ఒక్కడనే శేషించియున్నాను; అయితే బయలునకు ప్రవక్తలు నాలుగువందల యాబది మంది యున్నాను" అన్నాడు. అతడింతకు ముందు, "అషేరాదేవి ప్రవక్తలైన నాలుగు వందల మంది" (18:19) ఉన్నట్లు సూచించాడు. యెజెబెలు యెహోవా ప్రవక్తలను చంపించింది![2]

మనకు కూడ, ఇది ఆపద సమయమే. పాశ్చాత్య ప్రపంచమంతటిలో, బైబిలు దేవుని యందు అతి కొద్దిమంది చురుకైన విశ్వాసం కలిగి ఉన్నట్లు కనిపిస్తుంది. పైగా, ఏ కాలము లోనైనా వ్యక్తులు దేవుడు మరియు "బయలు" మధ్య ఎన్నుకొనుటలో ఆపద ఉంటుంది. అనేక

మంది దేవుని కంటే ఎక్కువగా బయలువైపు తిరుగుతున్నారు; ఇతరులు దేవుని, బయలును ఇద్దరిని సేవించుటకు చూస్తున్నారు. తరచుగా, ప్రజలకు ఆత్మీయ బలం లేదు మరియు వారి జీవితాలలో వారు ముందు ఉంచుకొన్న విషయాలు వారి బయలులు – వారి దేవుళ్ళు – మరియు నిజ దేవుని మధ్య విభాగింపబడిన సంబంధాల వలన వారికి సంతోషము, ఉత్సాహము లేదు.

## సవాలు

దేవుని ప్రజలు నిర్ణయం తీసుకొనునట్లు ఏలీయా వారికి సవాలు విసిరాడు: "యెన్నాళ్ళ మట్టకు మీరు రెండు తలంపుల మధ్య తడబడుచుందురు? యెహోవా దేవుడైతే ఆయనను అనుసరించుడి, బయలు దేవుడైతే వానిననుసరించుడి." మెట్టకు, ప్రవక్త ఇలా చెప్పాడు, "దేవుని, బయలును ఇద్దరిని ఆరాధించుటకు ఇక ఎంత మాత్రమును ప్రయత్నించకుడి, ఎవరిని ఆరాధిస్తారో మీ మనసులలో నిర్ణయించుకొండి: యెజెబెలు యొక్క బయలు దేవతలనా లేక పరలోక దేవునినా!"

మనం కూడ ఒక నిర్ణయం చేసుకొవాలి. నిర్ణయించుకో లేకపోవటం. అవిటితనం. "ఊగిసలాడటం, లేక అస్థిరంగా ఉండటం వలన వచ్చు ఫలితం, నిష్ఫలమైన జీవితం. అనుమానించు వారికి, యాకోబు ఇలా చెప్పాడు, "సందేహించువాడు గాలి చేత రేపబడి ఎగిరిపడు సముద్ర తరంగమును పోలియుండును. అట్టి మనుష్యుడు ద్విమనస్కుడై, తన సమస్త మార్గముల యందు అస్థిరుడు" (యాకోబు 1:6–8). యేసు ఇలా చెప్పారు. "ఎవడును ఇద్దరు యజమానులకు దాసులుగా నుండనేరరు" (మత్తయి 6:24). అలాగయితే, నీవు దేవునినైనా, మరింక దేనినైనా "ధనము లేక సంపద" కాదు, విజయవంతంగా సేవించలేవు "నా పక్షమున నుండని వాడు నాకు విరోధి" (మత్తయి 12:30; లూకా 11:23) అని యేసు చెప్పారు.

## పోటి

*ఇశ్రాయేలీయులలో పోటి.* ఇశ్రాయేలు ప్రజలు రెండింటిలో ఒక దానిని ఎదుర్కొనుటకు సహాయకరంగా ఉండునట్లు, ఏలీయా ఒక పోటీని ఏర్పాటు చేశాడు. అతడు అహాబుతో, "అయితే ఇప్పుడు నీవు ఇశ్రాయేలు వారినందరిని, యెజెబెలు పోషించుచున్న బయలు దేవత ప్రవక్తలు నాలుగు వందల ఏబది మందిని, అషేరాదేవి ప్రవక్తలైన నాలుగు వందల మందిని నా యొద్దకు కర్మెలు పర్వతమునకు పిలువనంపుమని చెప్పెను" (1 రాజులు 18:19). అహాబు అలా చేసిన తరువాత, ఏలీయా పోటీ యొక్క నిబంధనలను వివరించాడు:

> ఏలీయా జనులందరి దగ్గరకు వచ్చి – యెన్నాళ్ళమట్టుకు మీరు రెండు తలంపుల మధ్య తడబడుచుందురు? యెహోవా దేవుడైతే ఆయనను అనుసరించుడి, బయలు దేవుడైతే వానిననుసరించుడని ప్రకటన చేయగా, జనులు అతనికి ప్రత్యుత్తరముగా ఒక మాటైనను పలుకకపోయిరి. అప్పుడు ఏలీయా – యెహోవాకు ప్రవక్తలైనవారిలో నేను ఒక్కడనే శేషించియున్నాను; అయితే బయలునకు ప్రవక్తలు నాలుగువందల యాబది మంది ఉన్నారు. మాకు రెండు ఎడ్లను ఇయ్యుడి. వారు వాటిలో ఒక దానిని కట్టెల మీద ఉంచవలెను, రెండవ ఎద్దును నేను సిద్ధము చేసి, క్రింద అగ్ని యేమియు వేయకుండనే దానిని కట్టెల మీద ఉంచుదును. తరువాత మీరు మీ దేవత పేరునుబట్టి ప్రార్థన

చేయుడి; నేనైతే, యెహోవా నామమును బట్టి ప్రార్థన చేయుదును. ఏ దేవుడు కట్టెలను తగులబెట్టుటచేత ప్రత్యుత్తరమిచ్చునో ఆయనే దేవుడుని నిశ్చయించుదము రండని ఏలీయా మరల జనులుతో చెప్పగా జనులందరును – ఆ మాట మంచిదని ప్రత్యుత్తర మిచ్చిరి" (1 రాజులు 18:21–24).

పోటి రెండు దశలలో జరిగింది. మొదట, బయలు ప్రవక్తలు "అగ్ని ద్వారా" ప్రత్యుత్తరమిచ్చునట్లు, తమ దేవతకు ప్రార్థించు అవకాశాన్ని ఇవ్వబడ్డారు!

> వారు తమకియ్యబడిన యెద్దును తీసుకొని సిద్ధము చేసి, ఉదయము మొదలుకొని మధ్యహ్నాము వరకు – బయలా, మా ప్రార్థన వినుమని బయలు పేరునుబట్టి ప్రార్థన చేసిరి గాని యొక మాటయైనను ప్రత్యుత్తరమిచ్చువాడెవడును లేకపోగా, వారు తాము చేసిన బలిపీఠము నొద్ద గంతులువేయ మొదలుపెట్టిరి. మద్యాహ్నాము కాగా ఏలీయా– వాడు దేవుడై యున్నాడు పెద్ద కేకలు వేయుడి; వాడొక వేళ ధ్యానము చేయుచున్నాడేమో అని అపహాస్యము చేయగా వారు మరి గట్టిగా కేకలు వేయుచు, రక్తము కారు మట్టుకు తమ మర్యాద చొప్పున కత్తులతోను శస్త్రములతోను తమ దేహములను కోసికొనుచుండిరి. ఈ ప్రకారము మధ్యాహ్నామైన తరువాత అస్తమయ నైవేద్యము అర్పించు సమయము వరకు వారు ప్రకటనము చేయుచు వచ్చిరి గాని, మాట యైనను ప్రత్యుత్తర మిచ్చువాడైనను లక్ష్యము చేసిన వాడైనను లేకపోయెను (1 రాజులు 18:26–29).

ఏమి దృశ్యమైనది! ఈ భాగములో, "ఒక మాటయైనను ప్రత్యుత్తర మిచ్చువాడైనను లేకపోగా" (18:26) అను మాట నొక్కి చెప్పబడినది. గ్రంథం, సంభాషించుటలో లేక చర్య తీసుకొనుటలో బయలు యొక్క అసహాయతను నిరూపించినది. బయలు ప్రవక్తలు ఎంత తీవ్రముగా ప్రయత్నించినప్పటికి, వారి అబద్ధ దేవుడు ఏమీ చేయలేక పోయాడు. 29వ వచనం ఫలితాన్ని ఇలా సంక్షేపించినది: "... మాటయైనను ప్రత్యుత్తర మిచ్చువాడైనను లక్ష్యము చేసిన వాడైనను లేకపోయెను." విగ్రహం వినలేదు లేక తన భక్తులకు ఏమి జరుగుతుందో పట్టించుకోలేదు మరియు భక్తులకు సహాయము చేయుటకు సామర్థ్యం లేనివాడు.

తరువాత, ఏలీయా వంతు వచ్చింది. అతడు ప్రజలందరిని తన చుట్టు పిలిచి, బద్దలైన నిజదేవుని బలిపీఠమును వారి యెదుట బాగు చేశాడు. అప్పుడు గ్రంథం ఇలా చెబుతుంది,

> యెహోవా వాక్కు ప్రత్యక్షమై – నీ నామము ఇశ్రాయేలగునని వాగ్దానము నొందిన యాకోబు సంతతి గోత్రముల లెక్క చొప్పున పండ్రెండు రాళ్ళను తీసుకొని ఆ రాళ్ళ చేత యెహోవా నామమున ఒక బలిపీఠము కట్టించి, దాని చుట్టు రెండు మానికల గింజలు పట్టునంత లోతుగా కందకమొకటి తవ్వించి, కట్టెలను క్రమముగా పేర్చి యెద్దును తునకలుగా కోసి ఆ కట్టెల మీద ఉంచి, జనులు చూచుచుండగా – మీరు నాలుగు తొట్ల నిండ నీళ్లు నింపి దహనబలి పశుమాంసము మీదను కట్టెల మీదను పోయుడని చెప్పెను. అదియైన తరువాత – రెండవ మారు ఆ ప్రకారమే చేయుడని అతడు చెప్పగా వారు రెండవ మారును అలాగు చేసిరి; – మూడవ మారును చేయుడనగా వారు మూడవ మారును చేసిరి; అప్పుడు నీళ్లు బలిపీఠము చుట్టును పొర్లి పారెను; మరియు అతడు కందకమును నీళ్లతో నింపెను. అస్తమయ నైవేద్యము అర్పించు సమయమున ప్రవక్తయగు ఏలీయా దగ్గరకు వచ్చి యిలాగు ప్రార్థన చేసెను – యెహోవా, అబ్రాహాము, ఇస్సాకు, ఇశ్రాయేలీయులు దేవా, ఇశ్రాయేలీయుల మధ్య నీవు దేవుడవై యున్నావనియు, నేను నీ సేవకుడనై యున్నాననియు, ఈ కార్యములన్నియు, నేను నీ సేవకుడనై యున్నాననియు, ఈ కార్యములన్నియు నీ సెలవు చేత చేసితిననియు ఈ దినమున కనుపరచుము. యెహోవా, నా ప్రార్థన ఆలకించుము;

యెహోవావైన నీవే దేవుడవైయున్నావనియు, నీవు వారి హృదయములను నీ తట్టు తిరుగజేయుదువనియు ఈ జనులకు తెలియనట్లుగా నా ప్రార్థన చేయుచుండగా యెహోవా అగ్నిదిగి, దహనబలి పశువును కట్టెలను రాళ్ళను బుగ్గిని దహించి కందకమందున్న నీళ్లను ఆరిపోజేసెను. అంతట జనులందరును దాని చూచి సాగిలపడి – "యెహోవాయే దేవుడు, యెహోవాయే దేవుడు అని కేకలు వేసిరి" (1 రాజులు 18:31–39).

ఏలీయా, బయలు ప్రవక్తల మధ్య ఎలాంటి పోటి జరిగింది! మొదట మనం, ఏలీయా వారిని సమీపించుటలో తేడాను గమనించాలి. ప్రజలు బయలు ప్రవక్తల యొక్క వికారక్రియలను దూరం నుండి చూచి తృప్తిచెందియుండగా, ఏలీయా వారిని దగ్గరకు రమ్మని పిలిచాడు. తరువాత మనం అవసరమైన సమయంలో భేదమును గమనిస్తాము. బయలు ప్రవక్తలు గంటల తరబడి చేయలేని దానిని ఏలీయా కొన్ని నిమిషాలలోనే నెరవేర్చాడు. మరియు చాలా వ్యత్యాసమైన పద్ధతులు ఉపయోగించాడు. ఏలీయా, బయలు ప్రవక్తలు చేసినట్లు, నాట్యం చేయలేదు లేక తన్నుతాను కోసుకోలేదు, పెద్దగా వెఱ్ఱి కేకలు వేయలేదు గాని దేవునికి ప్రార్థించాడు. చివరిగా మనం వ్యతిరేక ఫలితాలను చూస్తాము. బయలు వినలేక పోయాడు, ప్రత్యుత్తర మియ్యలేదు; బలిని అగ్నితో దహించుట ద్వారా దేవుడు ఏలీయా ప్రార్థనకు ప్రత్యుత్తర మిచ్చాడు. బలి, బలిపీఠం, ఎందుకు నీళ్లతో నానబెట్టబడ్డాయి? దేవుడు ఎంత శక్తివంతుడు చూపించుటకు! నిజ దేవుడు చిన్న అగ్నితో ప్రత్యుత్తరమియ్యలేదు; నీళ్లతో నింపబడిన కందకంతో కలిపి, బలిపీఠం చుట్టూ ఉన్న ప్రతి దానిని దహించునట్లు గొప్ప అగ్నితో ఆయన ప్రత్యుత్తర మిచ్చాడు!

ఈ కథ యొక్క సందేశం ఏమిటి? దేవునికి, బయలునకు మధ్య భేదము!

- దేవుడు వినగలడు! బయలు వినలేడు!
- దేవుడు అక్కర కలిగి యున్నాడు! బయలుకు లేదు!
- దేవుడు బలవంతుడు! బయలు కాదు!
- దేవుడు సజీవుడు! బయలు కాదు!

*ఈ నాడు పోటి.* ఇతర దేవతలు – ఎవరైనా గాని – మరియు ప్రభువైన యెహోవాకు మధ్య పోటి ఏర్పాటును ఊహించు. మన దేవుడు అధిక శక్తివంతుడని ఏది నిరూపిస్తుంది? అదంతా బైబిలు బయలు పరుస్తుంది! మరో విధంగా, కర్మెలు పర్వతం మీద చేరిన వారికంటె, దేవుడు జీవిస్తున్నాడని నేడు మనకు ఎక్కువ నిదర్శనాలున్నాయి.

ఎవరైతే తమ స్వంత దేవతలను అనుసరించుటకు మొగ్గు జూపుతారో వారు ఈ క్రింది ప్రశ్నలకు జవాబివ్వాలి: "నీ దేవుళ్ళు నీవు విచారంలో ఉన్నప్పుడు నిన్ను ఓదారుస్తారా?"; "ఇప్పుడు, మరెప్పటికి వారు నీకు సంతోషాన్ని ఇవ్వగలరా?"; "వారు నీకు నిరీక్షణ నివ్వగలరా?"; "మరణంలో వారు నీకు సహాయపడగలరా?" "సంపద," "సామర్థ్యం," "సంతోషం," లేక "ఔన్నత్యం" అని పేరుపెట్టబడిన – ఏ దేవుడూ నీ జీవితములో విజయాన్నిచ్చుటకు, లేక మరణ సమయములో నిరీక్షణ నిచ్చుటకు తగిన శక్తిగలవారు కాదు! ప్రతి అబద్ధ దేవుని గూర్చిని సత్యం అదే.

బైబిలు దేవునికి సంబంధించిన అనేక వాస్తవాలను గూర్చి మనం ఆలోచన చేద్దాము:

- దేవుడు సజీవుడు ఆయన “జీవముగల దేవుడు”! (హెబ్రీయులకు 10:31).
- దేవుడు ఈనాడు కూడ మానవుల పట్ల అక్కర కలిగియున్నాడు! బైబిలు, “ఆయన మిమ్మును గూర్చి చింతించుచున్నాడు గనుక మీ చింతయావత్తు ఆయన మీద వేయుడి” (1 పేతురు 5:7; RSV) అని చెబుతుంది.
- దేవుడు మన ప్రార్థన ఇంకా వింటాడు! “అడుగుడి మీకియ్య బడును, వెదకుడి మీకు దొరుకును, తట్టుడి మీకు తీయబడును. అడుగు ప్రతివాడు పొందును, వెదకువానికి దొరుకును, తట్టువానికి తీయబడును” (మత్తయి 7:7, 8).
- దేవుడు “తన్ను అడుగువారికి అంతకంటె ఎంతో నిశ్చయముగా మంచి ఈవుల నిచ్చును” (మత్తయి 7:11).
- దేవుడింకా శక్తిమంతుడే! ఆయన “మనము అడుగు వాటన్నింటికంటెను, ఊహించువాటన్నింటి కంటెను అత్యధికముగా చేయ శక్తిగల వాడు” (ఎఫెస్సీయులకు 3:20).

శోధన సమయములో – ఒకడు వ్యాధిలోనో, లేక నిరుత్సాహంలోనో లేక మరణానికి సమీపంగానో ఉన్నప్పుడు, ఖ్యాతి లేక భాగ్యము లేక లోకంలోని ఇతర దేవుళ్ళు ఎంతవరకు అక్కరకు వస్తారు? డబ్బు లేక అందం లేక సంతోషం వాటిని ఆరాధించువారిపట్ల జాగ్రత్త తీసుకొంటాయా? లేదు! అవన్నీ నిర్జీవమైనవి, ఒక దయగల మాట పలుకుటకు కూడ శక్తి లేనివి. ఇతర వ్యక్తులతో సంబంధం మనకు అర్థవంతంగా ఉన్నట్లయితే, శక్తివంతుడు, సజీవుడు అయిన దేవునితో సంబంధం ఎంత ఎక్కువ ప్రాముఖ్యమైనది!

### ఇష్టమైన దానిని కోరుకొనుట

ఏలీయా సమర్పించినది, “యెహోవాయే దేవుడు, యెహోవాయే దేవుడు” (1 రాజులు 18:39) అను ఇశ్రాయేలీయుల ప్రతిస్పందన బుజువుతో ఎదుర్కొనబడినది. తరువాత, ఏలీయా ఆజ్ఞలననుసరించి, ప్రజలు బయలు యొక్క అబద్ధ ప్రవక్తలను చంపారు (18:40), ఇది ధర్మశాస్త్ర ప్రకారం జరిగినది (ద్వితీయోపదేశకాండము 18:20).

నీవేమి చేయాలని నిర్ణయించుకొంటావు? దేవుడున్నాడని, వాస్తవానికి దేవుడు – ఒకే దేవుడు, ఉన్నాడని అంగీకరించుటకు నీవు సిద్ధపడ్డావా? అయితే, నీ జీవితములో ఉన్న ఇతర దేవుళ్ళ గురించి నీవేమి చేయాలి? నీవు వాటిని విడిచి పెడతావా?

ఇశ్రాయేలీయులలాగా, మనం కూడ నిర్ణయం తీసుకోవలసిన సమయమునకు వచ్చాము. “యెన్నాళ్ళ మట్టుకు మీరు రెండు తలంపుల మధ్య తడబడుచుందరు? యెహోవా దేవుడైతే ఆయనను అనుసరించుడి, బయలు దేవుడైతే వానిననుసరించుడి” (1 రాజులు 18:21). దేవుడు నిజంగా దేవుడా, లేక అయన దేవుడు కాదా? దేవుని ఉనికినందు మన నమ్మకం మన జీవితాలను మారుస్తుంది! ఇశ్రాయేలీయులు వచ్చిన ముగింపునకే నేడు నీవు రావలసి ఉంది!

---

సూచనలు

[1]“బయలు” ఇక్కడ ఉపయోగించినట్లుగా, ఏ అబద్ధ మతానినైనా లేక జీవితములో భక్తిహీనతకు ఇచ్చు ప్రాధాన్యతనైనా సూచిస్తుంది. [2]దేవుని ప్రవక్తలందరిని యెజెబెలు చంపుచున్నప్పుడు ఒకడు కొంత మందిని దాచిన వృత్తాంతం కొరకు 1 రాజులు 18:3, 4, 13 చదువుము.